



# శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి ఓఎస్డీ

## రాజన్న గోశాలను సందర్శించిన ముఖ్యమంత్రి ఓఎస్డి

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం ముఖ్యమంత్రి ఓఎస్డి వేముల శ్రీనివాస్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తితో ఘనస్వాగతం పలికారు.. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కళ్యాణ మండపంలో వేదో ఆశీర్వాదన చేశారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో గల రాజన్న గోశాలను సందర్శించి కోడెల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.. గోశాలలో కోడెలకు ఇచ్చే పచ్చి గడ్డి,కాన్సైలేజ్,సోయాబీన్,పల్లిపిండి తావుడు ,ధనము,బాబ్బారా లను పరిశీలించి,అనంతరం గోశాలలోని రికార్డులు పరిశీలించారు ముఖ్యమంత్రి ఓఎస్డి,ప్రభుత్వ విప్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు...

సిఎం ఆదేశాలతో రాజన్న గోశాల ను సందర్శించాను.. రాజన్న ఆలయానికి రాజన్న కోడెలు ఎంతో ప్రాముఖ్యం.. సిఎం ప్రత్యేకంగా స్వయంగా చెప్పారు... ఇది వరకే గోశాలను ఎండమెంట్ కమిషనర్ విజిట్ చేశారు..400 ఉండాల్సిన గోశాల షేడ్ లో 1500 వరకు ఉన్నాయి. కొంత అనారోగ్యం కారణంగా కోడెలు మృతి చేందుతున్నాయి.. బురద నీరు లేకుండా సీసీ రోడ్ నిర్మాణం, కొత్త షేడ్స్ నిర్మాణం కోసం ఆదేశాలు జారీ అయ్యాయి.. గోశాల ఆధునికరణ కోసం మరిన్ని నిధులు వేచిస్తున్నము..కోడెల సంరక్షణ కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మళ్ళీ రైతులకి ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం..రాజన్న గోశాలలో పర్మనెంట్ గా వైద్య సిబ్బందిని నియమిస్తం భక్తుల మనోభావాలను గౌరవించేందుకు ప్రతి చర్యలు తీసుకుంటాం.. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. గత 5నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గతంలో వెనక్కి వెళ్లిన వి.టి.ఏ.డి.ఏ నిధులు రూ. 20కోట్లను తిరిగి రప్పించడం జరిగిందని, మధ్యలో ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరచిన, నిర్ణీత వయసు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, రామేశ్వరరావు, ఏఈఓ లు హరికిషన్,జయ కుమారి, ప్రతాప నవీన్, బ్రాహ్మణ శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్ నాగుల మహేష్, ప్రోటాకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు..



## 1998-1999 SSC బ్యాచ్ ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలో గీత విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1998-1999 SSC బ్యాచ్) ఆదివారం మహదేవ్ ఫంక్షన్ హాల్ లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. పాఠశాలలో ఆనాటి జరిగిన స్మృతులను నెమరు వేసుకుంటూ. ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని అందరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా గీత విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆయాచితుల రాంప్రసాద్ చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,భాను ప్రకాష్, విద్యార్థులు సీఐ (ఆర్)సంపత్ కుమార్, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ అధ్యక్షుడు కట్కం శ్రీనివాస్, కీర్తి కిషోర్ కుమార్, రైకన్నపేట క్రాంతి కుమార్, మల్యాల ఉపేందర్, పండుగ తిరుపతి, పిట్టల మధు, రాజేంద్రప్రసాద్, నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కనుకయ్య, బండారి అనిల్ కుమార్, దైత సతీష్ కుమార్, సుమ, సంధ్య, వరలక్ష్మి, సునీత, పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో మార్పులు రావాలి

### దేశ హితం కోసమే కొత్త నేర న్యాయ చట్టాలు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: దేశ న్యాయవ్యవస్థలో మార్పులు రావాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. పేదలు సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయం అడిగే పరిస్థితి ఉందా.. అన్న అంశంపై చర్చ జరగాలన్నారు. దేశ ప్రజలు, సమాజ హితం కోసం కేంద్రం కొత్త నేర న్యాయ చట్టాలను తీసుకొచ్చిందని.. ప్రధాని మోదీపై కోపంతో వాటిని కొందరు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం ఏం చేసినా వ్యతిరేకించడమే వారి పని అని విమర్శించారు. తాను 2019లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పుడు కొత్త నేర న్యాయ చట్టాలపై చాలా పనిచేసినట్లు చెప్పారు. 'ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్' ఆధ్వర్యంలో కొత్త నేర న్యాయ చట్టాలపై హైదరాబాద్‌లోని నారాయణగూడ కేశవ మెమోరియల్ న్యాయ కళాశాలలో ఆదివారం కార్యశాల ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి కొత్త చట్టాల సారాంశంతో భరత్ గోగియా రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించి.. మాట్లాడారు. “దేశంలో వస్తున్న మార్పులు, కొత్తగా నమోదవుతున్న నేరాలు, ప్రజల ఆలోచనా విధానానికి అనుగుణంగా చట్టాలు రావాల్సిన అవసరముంది. నేర న్యాయ చట్టాల విషయంలో విశ్వవిద్యాలయాల వీసీలు, ఐపీఎస్ అధికారులు, న్యాయ నిపుణులు, ప్రజలు, స్వతంత్ర సంస్థలు సహా అనేక రంగాల వారి నుంచి వేల అభిప్రాయాలు స్వీకరించి.. కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే కొత్త చట్టాలు వచ్చాయి. కేంద్రం సదుద్దేశంతో తెచ్చిన చట్టాల్లో పొరపాట్లుంటే సలహాలివ్వాలి. భేషజాలకు పోకుండా మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబరు 17న అధికారికంగా నిర్వహిస్తోంది.

## గోశాలలో పశువులకు సరైన వసతి లేక ఇబ్బంది కి గురవు తున్న పశువులు

తొర్రూర్ జూన్ 30 వాయిస్ టూడే: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఆదివారం గోశాల వ్యవ స్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ పట్టణ కేంద్రం లోని స్థానిక గోశాల ను సందర్శించి గోశాల లో వారు విలేకరుల తో మాట్లాడుతూ., గోశాల లో ఉన్నటు వంటి పశువుల ను ప్రస్తుతం ఉన్న నిర్వహణ కమిటీ పట్టించుకోక పోవడం తో పశువులు అనారోగ్యాని కి పాలవుతున్నాయనీ తెలుపుతూ వర్ష%ఎ%కాలం లో ఆ పశువులు తడుస్తూ,వాటి పై క్రిమి కీటకాలు వాలడం జరుగు తుందని దాని తో అందులోని పశువులు వ్యాధుల కు గురవు తున్నాయని పేర్కొంటూ ఇటీవల అనారోగ్యాని కి గురై ఐదు పశువులు మరణించడం జరిగిందని అదే విధం గా గోశాల అకౌంట్ లో లక్ష ల రూపాయలు ఉన్నప్పటికీ వాటిని సంరక్షణ కోసం ఖర్చు చేయక పోవడం పలు అనుమానాల కు తావిస్తుందన్నారు.అదే విధం గా గోశాల పరిసరాలు మొత్తం అపరి శుభ్రం గా మారి గోవుల ప్రాణాలు తీస్తుంటే నిర్వాహకు మాత్రం ఏమాత్రం పట్టించు కోవడం జరుగు తుందని ఆరోపిస్తూ ఎప్పటికైన నిర్వాహకులు గోశాల లో శాశ్వత షెడ్డు వేసి గోవుల రక్షణ కై ఎప్పటికప్పుడు వెటర్నరీ డా.తో పరీక్ష లు చేయించి వాటిని కాపాడవలసింది గా అన్నారు.గోవుల రక్షణే ధ్యేయం గా పని చేయవలసిన గోషాల నిర్వాహకులు వాటికి రోజు రోజు కు నరకం చూపిస్తూ అరణ్య రోదన కు గురి చేస్తున్న నిర్వాకుల పై క్రిమినల్ కేసు లు నమోదు చేయాలని,గోషాల ను సీజ్ చేసి వాటిని సంరక్షించే విధం గా అధికారులు చర్య లు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమం లో గో ప్రేమికులు బంధు కుమార్, జాటోత్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్ జూన్ 30 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పట్టణంలోని జెడ్పీ బాయ్స్ అండ్ గర్ల్స్ హై స్కూల్ లో 2000-2001 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు మంచిర్యాల ఎం.కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు .దాదాపు 24 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు.



## అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

వాయిస్ టుడే జూన్ 30( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మన గూడ గ్రామంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి రోజులు రాబోతున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన తొర్రూర్ బిజెపి శ్రేణులు

తొర్రూర్ జూన్ 30 వాయిస్ టూడే: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర బొగ్గ గనుల శాఖ మంత్రి 'జి కిషన్ రెడ్డి ని ఈ రోజు హైదరాబాద్ లో మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియ జేసిన బిజెపి తొర్రూర్ శ్రేణులు.. నరేంద్ర మోడీ నాయకత్వం లో మూడవ సారి కేంద్రం లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణం లో మోడీ మంత్రి వర్గం లో కేంద్ర బోర్డ్ గనుల శాఖ మంత్రి గా ఎన్నికైన తర్వాత ఈ రోజు రాష్ట్ర పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,పాలకుర్తి నియోజక వర్గం లో బిజెపి పార్టీ పటిష్టత కోసం మరింత పట్టుదల తో క్రృషి చేయాలని సూచించారు.బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి,పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బిజెవైఎం తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, ఓబిసి మోర్చ రాయపర్తి మండలం అధ్యక్షుడు పెండ్యాల గణేష్ తదితరులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలవడం జరిగింది.



## రాష్ట్ర విద్యార్థుల కు గుడ్ న్యూస్

తొర్రూర్ జూన్ 30 వాయిస్ టూడే: తెలంగాణ లోని ప్రభుత్వ స్కూలా కు విద్యార్థుల కు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టి-సాట్ నెట్ వర్క్ ప్రణాళిక సిద్దం చేసింది. 2024-25 విద్యా సంవత్సరాని కి 1-10 విద్యార్థుల కు పూర్తి స్థాయి పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది.గత 15 రోజులు గా బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు ప్రచారం చేసిన టి-సాట్ 2024-25 విద్యా సంవత్సరాని కి సంబందించి 223 పాఠశాల ల పని రోజుల లో 749 గంటల కంటెంట్ ను 1,498 పాఠ్యాంశ భాగాలు గా విద్య ఛానల్ లో ప్రసారం చేయనున్నారు.